క్లుప్తంగా

దరఖాస్తు చేసుకోండి

పెనుబల్లి: సత్తుపల్లి సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాలలో మిగిలిన సీట్లు కోసం అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ఎం.దేవ జ్యోతి తెలిపారు. మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపీసీ విభాగాలలో మిగిలి ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు ఈ నెల 27న స్పాట్ అడ్మిషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని.. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఉదయం 10 గంటలకు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలన్నారు. టీసీ, క్యాస్ట్, స్టడీ, మార్క్స్ మెమో, ఆధార్ కార్డు, మెడికల్ సర్టిఫికెట్ తీసుకుని రావాలన్నారు. మొదటి సంవత్సరం బైపీసీ విభాగంలో 19 సీట్లు, ఎంపీసీ విభాగంలో 11 సీట్లు ఉన్నాయని, వీటిలో ఎస్సీకి 09, ఎస్సీ–సీకి 2, ఎస్టీకి 2, బీసీకి 4, మైనర్స్ ఒకటి, ఓసీకి ఒకటి సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. సమాచారం కోసం సెల్ 8466929460 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

బీమా నగదు అందజేత

ఎర్రుపాలెం: మండలంలోని రాజులదేవరపాడుకి చెందిన వేముల వెంకటనారాయణ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. ఈయన పేరిట స్థానిక గ్రామీణ తపాలా కార్యాలయంలో జీవిత బీమా పాలసీ చేయగా.. మంజూరైన రూ.1.28 లక్షల బీమా నగదును గురువారం మృతుని భార్య రాజేశ్వరికి పోస్ట్ మాస్టర్ సత్యనారాయణ, మాజీ సర్పంచ్‌లు సుధాకర్‌రెడ్డి, నర్సింహారావు అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

చింతకాని: మండలంలోని కోమట్లగూడెం గ్రామానికి చెందిన సూరిపల్లి రాజారావుకు సీఎం సహాయనిధి నుంచి రూ.17,500 మంజూరయ్యాయి. ఈ చెక్కును గురువారం కాంగ్రెస్ నాయకులు బాధితుడికి తన నివాసంలో అందించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు కుటుంబసభ్యులు భట్టికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకట్రామిరెడ్డి, రమేష్, బాబురెడ్డి, శ్రీనివాసరావు, మహేష్, రాజేష్, జీవరత్నం, రాజశేఖర్, రాజు, ఏసు, విద్యాసాగర్, అశోక్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

మా లెక్చరర్లు మాకే కావాలి



సత్తుపల్లిలో ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థినులు

సత్తుపల్లి: మహిళా జూనియర్ కళాశాల లెక్చరర్లను డిప్యూటేషన్‌పై వేరే ప్రాంతానికి పంపొద్దని.. మా లెక్చరర్లు మాకే కావాలని ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో విద్యార్థినులు గురువారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం, కళాశాల ఎదుట ఆందోళన నిర్వహించి బస్టాండ్ రింగ్ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో మల్లూరు చంద్రశేఖర్, బెజవాడ సాయిశేషు, మల్లూరు సత్య, తనూజ, మణికంఠ, తరుణ్, సానియ, సుష్మ, బేబి, నీరజ, అపర్ణ, మౌనిక, నిహారిక పాల్గొన్నారు.

పరిహారం అందించాలి

ఏన్కూరు: సీతారామ ప్రాజెక్టు పంపుహౌస్‌లు ఆగస్టు 15న ప్రారంభం చేసిన సాగర్ లింక్ కెనాల్‌కు చుక్కనీరు చేరలేదు, భూ నిర్వాసితులకు పరిహారం అందలేదని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు తెలిపారు. గురువారం మండలంలోని సీతారామ లింక్‌కెనాల్‌ను ఆయన పరిశీలించి మాట్లాడారు. సీతారామ ప్రాజెక్టు పనులు పూర్తి కావడానికి మరో 2 సంవత్సరాలు సమయం పడుతుందన్నారు. మండలంలో 100 ఎకరాల భూసేకరణ జరిగిందని మార్కెట్ ధర ప్రకారం ఎకరానికి రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయకార్మిక సంఘం కమిటీ సభ్యుడు కృష్ణ, నాగేశ్వరరావు, బాలాజీ, లక్ష్మా పాల్గొన్నారు.

సీపీఐ నాయకుడి స్మారకస్తూపం ఆవిష్కరణ

మధిర: మండలంలోని అల్లినగరం మాజీ సర్పంచ్, సీపీఐ నాయకుడు గోసు చిన్న యాలాద్రి స్మారకస్తూపాన్ని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బెజవాడ రవి ఆవిష్కరించారు. గురువారం సీపీఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు అధ్యక్షతన నిర్వహించిన సంస్మరణ సభలో ఆయన మాట్లాడారు. తాను నమ్మిన సిద్ధాంతం కొరకు తుదిశ్వాస వీడేవరకు సీపీఐలోనే కొనసాగారన్నారు. కార్యక్రమంలో సీపీఐ మధిర మండల కార్యవర్గ సభ్యులు రామానుజం, సత్యనారాయణ, మాధవరెడ్డి, గోపి, అల్లీనగరం సీపీఐ శాఖ కార్యదర్శి రాజా, యాలాద్రి కుటుంబసభ్యులు నివాళులర్పించారు.

పరామర్శ..

చింతకాని: మండలంలోని నేరడ గ్రామంలో ఇటీవల మృతి చెందిన రేషన్ డీలర్ మంకెన సీతారామయ్య కుటుంబాన్ని మధిర మాజీ ఎమ్మెల్యే కోటేశ్వరరావు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా సీతారామయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి వెంకట్రామయ్య, నాయకులు పాల్గొన్నారు.

వసతుల్లేక విలవిల


బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల

సమస్యల వలయంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల

- శిథిలమైన భవనం
- కిటికీలు లేవు.. వర్షం వస్తే జాగారమే
- పట్టించుకోని అధికారులు

బోనకల్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతుంది. 2004లో ఆనాటి కేంద్రమంత్రి రేణుకాచౌదరి కళాశాల భవనాన్ని ప్రారంభించారు. అనతికాలంలోనే కళాశాల భవనం శిథిలావస్థకు చేరుకొని కూలడానికి సిద్ధంగా ఉంది. భవనం వర్షంవస్తే కురవడంతో పాటు గోడలు చెమ్మలతో పాటు పగుళ్లు వచ్చాయి. కిటికీలు, తలుపులు శిథిలమయ్యాయి. ఫ్లోర్ కూడా కుంగిపోయింది. మెట్లు పగుళ్లు వచ్చాయి.

175మంది చదువుతున్నారు..

ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరానికి సంబంధించి 175 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇందులో 60 మంది బాలికలు ఉండగా.. బాలురు


నిరుపయోగంగా ఉన్న వాటర్‌ట్యాంక్

115 మంది ఉన్నారు. మహిళలకు కేవలం 4 టాయ్‌లెట్లు ఉండగా.. బాలురుకు కనీసం ఒక్క టాయ్‌లెట్ కూడా లేదు. ఉన్న టాయ్‌లెట్లను ఉపయోగించుకోవడానికి నీటివసతి లేకపోవడంతో అవి కూడా నిరుపయోగంగా ఉన్నాయి. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

తగ్గుతున్న ఆదరణ..

సమస్యలకే కేరాఫ్ అడ్రస్‌గా కళాశాల ఉండడంతో విద్యార్థుల్లో ఆదరణ తగ్గింది. కళాశాలలో మిషన్ భగీరథ పైప్‌లైన్ ఉన్నప్పటికీ ట్యాంక్ లేకపోవడంతో నీటిని నిల్వ చేసుకునే అవకాశం లేకుండా పోయింది. కళాశాలకు చుట్టూ ప్రహరీ లేకపోవడంతో పశువులు కళాశాల ఆవరణంలోకి వస్తున్నాయి. దీనిని నాసీరకంగా నిర్మించడంతో కొద్దికాలానికే

మౌలిక వసతులు కల్పించాలి..


కళాశాలలో మౌలిక వసతుల కొరత ఉంది. మంచినీటి సౌకర్యం లేదు. కళాశాల చుట్టూ ప్రహరీ లేకపోవడంతో ఇబ్బందికరంగా ఉంది. కళాశాలకు వివిధ గ్రామాల నుంచి వచ్చే వారికి బస్ సౌకర్యం కల్పించాలి. మంచి ఫలితాలు సాధిస్తున్నప్పటికీ సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదు.

– నళినిశ్రీ, కళాశాల ప్రిన్సిపాల్, బోనకల్


కుంగిపోయిన ఫ్లోర్

భవనం శిథిలావస్థకు చేరుకుంది. విద్యార్థులకు బస్సు సౌకర్యం కూడా లేకపోవడం శోచనీయం.

ప్రైవేట్‌లో చేరుతున్న విద్యార్థులు..

రామాపురం, గార్లపాడు, గోవిందాపురం, ఆళ్లపాడు, లక్ష్మీపురం, చొప్పకట్లపాలెం, చిరునోముల గ్రామాల నుంచి విద్యార్థులు ఉన్నప్పటికీ బస్సు సౌకర్యం లేక ప్రైవేట్ కళాశాలల్లో చేరుతున్నారు. గత ఏడాది ఇంటర్ ఫలితాల్లో బోనకల్ కళాశాల జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. అయినప్పటికీ సరైన మౌలిక వసతులు కల్పించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కళాశాలకు ఇద్దరు అటెండర్లకు గాను రెండు పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. దీంతో పాటు పీడీ పోస్టు కూడా ఖాళీగా ఉంది. ఇలా పలు సమస్యలతో కళాశాల సతమతమౌతుంది.

నడవాలంటే నరకమే..

ఏన్కూరు: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్లే రహదారి అధ్వానంగా ఉండడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రహదారి నుంచి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం, విద్యుత్‌సబ్‌స్టేషన్, పౌరసరఫరాల గిడ్డంగికి నిత్యం అనేక మంది రాకపోకలు సాగిస్తారు. వాహనాలు కూడా తిరుగుతాయి. రహదారి అధ్వానంగా ఉండడంతో వాహనాలు బురదలో దిగబడుతున్నాయి. విద్యార్థులు, రోగులు నడవాలంటే ఇబ్బందులు పడుతున్నారు.

అసంపూర్తిగా నిలిచి ఐదేళ్లు..

అనేక ఏళ్లుగా తీవ్ర తీవ్ర ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు, రోగులు ఇబ్బందులు చూసి స్పందించిన కలెక్టర్లు, ఎమ్మెల్యేలు సీసీ రోడ్డు మంజూరు చేశారు. రోడ్డు నిర్మాణం సగం వరకు జరిగి ఐదేళ్లు గడుస్తున్నా.. మిగిలిన పనులు ముందుకు సాగడం లేదు. దీంతో ఈ రహదారిపై నడ


బురదమయంగా ఉన్న రోడ్డు

వాలంటే నరకం అనుభవించాల్సి వస్తుందని ప్రయాణికులు, ప్రజలు కోరుతున్నారు. ఇటీవలే పలు వాహనాలు కూడా బురదలో దిగబడి ఇబ్బందులు పడిన సందర్భాలు అనేకం. ఇకనైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి కళాశాలకు పూర్తిస్థాయిలో సీసీరోడ్డు నిర్మాణం చేపట్టి విద్యార్థుల, రోగులు ఇబ్బందులు తొలగించాలని పలువురు కోరుతున్నారు.

రోడ్డు వేయాలి..


ఈ రోడ్డుపై కళాశాలకు వెళ్లాలంటే చాలా ఇబ్బందిగా ఉంటుంది. అదే వర్షాకాలంలో అయితే బట్టలన్నీ బురదమయం అవుతాయి. పలువురు ద్విచక్రవాహనాలు నడిపేవారు గుంతల్లో పడ్డారు. ఇకనైనా రోడ్డు వేస్తే విద్యార్థులందరికీ బాగుంటుంది.

– ఎస్‌కే జానిహమిద్, ఎంపీసీ ద్వితీయ సంవత్సరం

సగంరోడ్డు వరకు సీసీ వేశారు..


మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వెళ్లే రహదారి అధ్వానంగా ఉంది. ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన రోడ్డు సంగం వరకు వేసి మధ్యలోనే నిలిపివేశారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

– జి.కృష్ణప్రసాద్, కెమిస్ట్రీ లెక్చరర్, ఏన్కూరు ప్రభుత్వ కళాశాల

ముత్యాలమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ


ముత్యాలమ్మకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రాగమయి, భక్తులు

కల్లూరురూరల్: మండలంలోని ముగ్గు వెంకటాపురంలో గురువారం ముత్యాలమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాగమయి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదే విధంగా రఘునాధ బంజరులోని వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నీరజాదేవి, కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణరెడ్డి, ప్రభాకర్, సత్యంబాబు, శ్రీనివాసరావు, నర్సింహారావు, తురాజ్‌అలీ, ఉస్మాన్ పాల్గొన్నారు.

నూతన బస్టాండ్ ఆవరణలో మొక్కలు నాటిన..

కల్లూరు: స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం కల్లూరు నూతన బస్టాండ్ ఆవరణలో ఎమ్మెల్యే రాగమయి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని, నాటిన మొక్కలను సంరక్షించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రశేఖర్, సీడీపీఓ నిర్మల జ్యోతి, ఏపీఎం వెంకట్రామారావు, ఈఓ నాగేశ్వరరావు, హ్యూమన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షురాలు రుక్మిణి యాదవ్, నాయకులు, అంగన్‌వాడీలు, ఆశలు పాల్గొన్నారు.

తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ వార్షికోత్సవ వేడుకలు..

పెనుబల్లి: తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ 10 వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని తాళ్లపెంట బైబిల్ కళాశాలలో నిర్వహించిన ఈ వేడుకలకు సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి ముఖ్య అతిథిగా హాజరై.. ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని సంఘస్తులకు వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సోమరాజు సీతారామారావు, బాపిరెడ్డి, పాస్టర్లు, సంఘస్తులు పాల్గొన్నారు.

రుణమాఫీపై ప్రతిపక్ష నాయకుల ధర్నా సరికాదు

ముదిగొండ: ముదిగొండలో ప్రతిపక్ష నాయకులు రైతుల రుణమాఫీ గురించి మాట్లాడడం సరైంది కాదని ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండస్వామి గురువారం ఒక ప్రకటనలో కోరారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీని అమలు చేశారని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు ప్రభుత్వంపై బురద చల్లడం మంచిది కాదన్నారు. అర్హులైన ప్రతీ ఒక్క రైతుకు రుణమాఫీ చేస్తుందని తెలిపారు.

ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి

బోనకల్: ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని తహసీల్దార్ పున్నం చందర్ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో బీఎల్‌ఓలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎల్ రాజు, ఎంపీఓ శాస్త్రి పాల్గొన్నారు.

ఇంటింటా ఓటర్ల సర్వే

ముదిగొండ: మండలంలోని ప్రతీ గ్రామంలో ఈ నెల 23నుంచి ఇంటింటా ఓటర్ల జాబితా సర్వే కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ తిరుమల కరుణాకర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాల్లో బీఎల్‌ఓలు ప్రతీ ఇంటికి వచ్చి ఓటర్ల కార్డుల్లోని తప్పులను సరిచేస్తారన్నారు.

నేడు, రేపు మండలస్థాయి క్రీడాపోటీలు

కల్లూరు: కల్లూరు మండలస్థాయి క్రీడా పోటీలు ఈ నెల 23, 24 తేదీల్లో నిర్వహించనున్నట్లు ఎంఈఓ దామోదరప్రసాద్ తెలిపారు. ఈ మేరకు గురువారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం, పీడీ, పీఈటీల సమావేశం నిర్వహించారు. సమావేశంలో కల్లూరు మండల క్రీడా పోటీల నిర్వాహణ కమిటీ కన్వీనర్ పత్తిపాటి నివేదిత, కల్లూరు బాలికోన్నత పాఠశాల, చిన్నకోరుకొండి, ఎర్రబోయినపల్లి ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలు పద్మ, రమణ, పవన్‌కుమార్, పీడీలు చిన్నబాబు, రమాదేవి, నిర్వాహణ కార్యదర్శులు బీమా, వీరరాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

కారేపల్లి: ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మాధారం గ్రామానికి చెందిన ఫొటోగ్రాఫర్ కాసాని రమేష్ కుటుంబానికి సింగరేణి మండల ఫొటోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.10వేలు ఆర్థిక సాయాన్ని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ హుస్సేన్ చేతుల మీదుగా గురువారం అందించారు. కార్యక్రమంలో సింగరేణి మండల ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్ అధ్యక్షుడు ఆదినారాయణ, మాజీ అధ్యక్షుడు రాధాకృష్ణ, గౌరవ సలహాదారులు పిచ్చయ్య, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి విరాళం

వైరారూరల్: మండలంలోని పాలడుగు జెడ్పీ ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం విశ్రాంతి ఉపాధ్యాయుడు వనమా చిన్న సత్యనారాయణ, గ్రామస్తులు గురువారం హెచ్‌ఎం చావా శ్రీనివాసరావుకు రూ.15 వేలు విరాళంగా అందజేశారు.

పంచాయతీ సిబ్బందికి స్టీల్ బిందెలు పంపిణీ

తల్లాడ: తల్లాడ పంచాయతీ సిబ్బందికి గురువారం దగ్గుల అప్పిరెడ్డి కుమార్తె కృష్ణవేణి జ్ఞాపకార్థం స్టీల్ బిందెలను పంపిణీ చేశారు. కృష్ణవేణి ఇటీవల గుండె పోటుతో మృతి చెందగా ఆమె జ్ఞాపకార్థం తల్లాడ మేజర్ పంచాయతీ సిబ్బందికి స్టీల్ బిందెలు అప్పిరెడ్డి అందించారు. కార్యక్రమంలో మాజీ వీడీసీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

పదేళ్లు అధికారం అనుభవించి విమర్శలా..?



మాట్లాడుతున్న సండ్ర వెంకటవీరయ్య

సత్తుపల్లి: బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లలో మంత్రులుగా అధికారం అనుభవించిన తుమ్మల, పొంగులేటి లు ఇప్పుడు విమర్శలు చేస్తారా..? అని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మండిపడ్డారు. సత్తుపల్లి పట్టణంలో బీఆర్ అంబేడ్కర్ కాంస్య విగ్రహం వద్ద గురువారం బీఆర్‌ఎస్ రైతు ధర్నా జరిగింది. ఈ సందర్భంగా వెంకటవీరయ్య మాట్లాడారు. 47 లక్షల మంది రైతులకు రూ.40వేల కోట్లు రుణమాఫీ చేస్తామని ఎన్నికల ముందు చెప్పి రూ.7,500 కోట్లు మాత్రమే రైతుల ఖాతాల్లో జమ చేశామని సాక్షాత్తు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారన్నారు. రుణమాఫీపై గ్రామాలు, సొసైటీల వారీగా జాబితాలను తయారు చేసి అధికారులను కలిసేందుకు బీఆర్‌ఎస్ పార్టీ ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు. సీతారామప్రాజెక్టు ప్రారంభించామని చెపుతున్నారని.. చుక్కనీరు కూడా చేరలేదని ఏన్కూరు లింక్ కెనాల్ కట్టి సీతారామ ప్రాజెక్టు మొత్తం కట్టారని ప్రగల్భాలు పలుకుతున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మహేష్, డీసీసీబీ డైరెక్టర్ కృష్ణయ్య, శ్రీనివాసరావు, రఫీ, శంకర్‌రావు, వెంకటేశ్వరరావు, ఉమామహేశ్వరరావు, ఛాంద్‌పాషా, రామారావు, అలైఖ్య, అంకమరాజు పాల్గొన్నారు.

రుణమాఫీపై వెల్లువెత్తిన నిరసనలు

ఎటువంటి ఆంక్షలు లేకుండా రైతు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్‌ఎస్, సీపీఎం, సీపీఐ, రైతు సంఘాల ఆధ్వర్యాన గురువారం రాస్తారోకో, ధర్నా, నిరసనలు చేపట్టారు. ఈ సందర్భంగా తహసీల్దార్, వ్యవసాయ శాఖ కార్యాలయాల వరకు ర్యాలీ తీసి ఆయా శాఖల అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. అర్హులైన రైతులందరికీ ఏకకాలంలో రూ.2లక్షల మాఫీ చేయాలని కోరారు.

– సాక్షినెట్‌వర్క్


బోనకల్‌లో రాస్తారోకో చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


కొణిజర్లలో..


ఏన్కూరు: తహసీల్ ఎదుట ధర్నా చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


ముదిగొండలో..


తల్లాడ: ధర్నా చేస్తున్న రైతు సంఘం నాయకులు

రైతులకు రుణాలు పంపిణీ

ఎర్రుపాలెం: మండలంలోని అయ్యవారిగూడెం సొసైటీకి చెందిన 55మంది రైతులకు రూ. 21.94 లక్షల రుణాలను గురువారం మండలకేంద్రంలోని డీసీసీబీ కార్యాలయంలో ఆ సంఘం చైర్మన్ అనుమోలు సాంబశివరావు, బ్యాంకు మేనేజర్ దివ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ మోహన్ రావు, అసిస్టెంట్ మేనేజర్ సుధాకర్, క్యాషియర్ మౌనిక, జానీ, సిబ్బంది పాల్గొన్నారు.

కుర్నవల్లి సొసైటీలో..

తల్లాడ: మండలంలోని కుర్నవల్లి సొసైటీలోని రైతులకు గురువారం 95 మంది రైతులకు రూ.75 లక్షల రుణాలను కుర్నవల్లి కార్యాలయంలో సొసైటీ అధ్య


ఎర్రుపాలెం: రుణాలు అందజేస్తున్న సొసైటీ చైర్మన్ సాంబశివరావు, మేనేజర్ దివ్య

క్షుడు ప్రదీప్‌రెడ్డి చేతుల మీదుగా అందించారు. రుణమాఫీ వచ్చిన రైతులకు స్థానిక సొసైటీ వద్దకు వచ్చి రుణాల కోసం దరఖాస్తు చేసుకుంటే వెంటనే రుణం అందజేస్తామన్నారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ రమ్య, సూపర్‌వైజర్ ప్రభాకర్ పాల్గొన్నారు.

వైద్య శిబిరం విజయవంతం


జానకీపురంలో పరీక్షలు చేస్తున్న వైద్యులు

బోనకల్: మండలంలోని ముష్టికుంట్ల, జానకీపురం, ఆళ్లపాడు గ్రామాల్లో గురువారం వైద్యశిబిరాలు నిర్వహించారు. అనంతరం పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి స్రవంతి మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చింతకానిలో..

చింతకాని: మండలంలోని లచ్చగూడెం, తిరుమలాపురం, జగన్నాధపురం గ్రామాల్లో ప్రాథమిక


చింతకాని: లచ్చగూడెంలో..

ఆరోగ్య కేంద్రం వైద్యసిబ్బంది గురువారం వైద్య శిబిరాలను నిర్వహిం ఉచితంగా మందులు అందించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు వెంకటేశ్వర్లు, సుప్రియ, సీహెచ్‌ఓ వీరేందర్, హెల్త్ సూపర్‌వైజర్ నాగేశ్వరరావు, ఏఎన్‌ఎంలు రజిని, ఝాన్సీ, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

‘విజయ’లో ఓరియెంటేషన్ డే

కొణిజర్ల: మండలంలోని తనికెళ్ల సమీపంలో ఉన్న విజయ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం బీటెక్ ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఓరియెంటేషన్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కళాశాల చైర్మన్ పారుపల్లి ఉషాకిరణ్‌కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్‌ను అందించాలనే లక్ష్యంతోనే కళాశాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం గత ఏడాది కళాశాల టాపర్లగా నిలిచిన శ్రీప్రవళిక, సంజన, హేమశ్రీ, ఆకృతి, అధినాయక, పౌర్ణమి, స్వర్ణకుమారి లను సత్కరించారు. ప్రిన్సిపల్ డాక్టర్ జాన్‌బాబు అధ్యక్షతన నిర్వహించిన వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చిన్నయ్య, వివిధ విభాగాల హెచ్‌ఓడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

వృద్ధురాలు వీరమ్మకు న్యాయం చేయాలి

ఎర్రుపాలెం: మండలకేంద్రానికి చెందిన వయో వృద్ధురాలు మగినం వీరమ్మకు న్యాయం చేయాలని కోరుతూ.. గురువారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఆ పార్టీ నాయకులు, బాధితురాలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి వీరయ్య మాట్లాడారు. వీరమ్మ ఇంటిని తిరిగి తనకే అప్పచెప్పేలా చర్యలు తీసుకోవాలని.. లేకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు మాదినేని రమేష్, సీఐటీయూ మండల ఆర్గనైజర్ సగ్గుర్తి సంజీవరావు, నాయకులు తదితరులు ఉన్నారు.

అంకితభావంతో పని చేయాలి


బదిలీ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈఓ వెంకటేశ్వరరావు

సత్తుపల్లిటౌన్: ఉపాధ్యాయులు ఎక్కడ పనిచేసినా అంకితభావంతో పనిచేయాలని సత్తుపల్లి ఎంఈఓ చలంచర్ల వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక ఎన్టీఆర్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో బదిలీ ఉపాధ్యాయులు సాంబారు నాగేశ్వరరావు, మునగాల వెంకటేశ్వరరావు, రాధిక, రాణికుమారి, ఉమాకుమారిలను మెమెంటోలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి రాజేశ్వరరావు, సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు శేషుకుమార్, లాల్ అహ్మద్, నర్సింహారావు, వెంకటేష్ పాల్గొన్నారు.

పాలేరు జవహర్ నవోదయకు ఎంపికైన విద్యార్థులు

తల్లాడ: తల్లాడ బాలభారతి విద్యాలయానికి చెందిన విద్యార్థులు కె.కిషన్, ఎస్.దర్శిని పాలేరు జవహర్ నవోదయ పాఠశాలలో ప్రవేశానికి అర్హత సాధించారు. అదే విధంగా మరోవిద్యార్థి స్నేహిత్ బాసర ట్రిపుల్‌ఐటీకి ఎంపికయ్యాడు. విద్యార్థులను గురువారం ఎంఈఓ దామోదరప్రసాద్, పాఠశాల కరస్పాండెంట్ ప్రవీణ్, కేఎస్‌ఎం ప్రిన్సిపాల్ రామారావు, ఉపాధ్యాయులు అభినందించారు.

కుర్నవల్లిలో కొవ్వొత్తుల ర్యాలీ

తల్లాడ: కోల్‌కత్తాలో మహిళా డాక్టర్‌పై అత్యాచారం, హత్య చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతూ.. తల్లాడ మండలం కుర్నవల్లిలో డీవైఎఫ్‌ఐ, మహిళా సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో గురువారం రాత్రి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డీవైఎఫ్‌ఐ నాయకులు లావణ్య, ప్రసన్న, యామిని, తులసి, నాగలక్ష్మి, ఐద్వా నాయకురాళ్లు వాణిశ్రీ, పద్మ, శేషమ్మ, సావిత్రి, రాజ్యలక్ష్మీ, అఖిల, శ్రీనిధి, ఐలూరా రామిరెడ్డి, కోటిరెడ్డి, అవినాష్‌రెడ్డి, కట్టా దర్గయ్య, లక్ష్మారెడ్డి, ముత్తిరెడ్డి పాల్గొన్నారు.

నాటుదాం ఒక చెట్టు.. అమ్మ పేరు మీద


ఏన్కూరులో మొక్కలు నాటుతున్న దృశ్యం

ఏన్కూరు: ‘నాటుదాం ఒక చెట్టు అమ్మకోసం’ అనే కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో గురువారం పంచాయతీ సిబ్బంది మొక్కలు నాటారు. పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని పంచాయతీల్లో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సకినాల రమేష్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.